# నిబద్ధత కలిగిన ఆఫీసర్ చలమల శ్రీనివాస్

- ప్రాణహాని ఉన్నదని తెలిసి కూడా ఉద్యోగం విషయంలో రాజీ పడలేదు
- అనునిత్యం అటవీ పరిరక్షణ కోసం తాపత్రయపడేవారు
- గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య
- తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ



**శామ్, నవంబర్26(కెరటం ప్రతినిధి)**

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు చలమల శ్రీనివాసరావు సంతాప సభ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హాల్లో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీవస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య అధ్యక్షత నిర్వహించినారు. మొదటిగా నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ శ్రీనివాస రావుపై దాడిని తీవ్రంగా ఖండించారు. వృత్తి పట్ల వారి అంకితభావాన్ని కొనియాడారు. అనునిత్యం అటవీ పరిరక్షణ కోసం తాపత్రయపడేవారని తనకు ప్రాణహామీ ఉన్నదని తెలిసి కూడా ఎక్కడ ఉద్యోగం విషయంలో రాజీ పడలేదని తన ధైర్యాన్ని కొనియాడారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్నో అవార్డులు ఆయన వృత్తి పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేశాయని, ఆయన మరణం కుటుంబానికి తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు ఇవ్వాలని ప్రార్థించారు. ప్రభుత్వం నష్టపరిహారాన్ని రూ.50 లక్షల నుండి రూ.5 కోట్లకు పెంచాలని, కుటుంబంలోని వారికి గ్రూపు వన్ స్థాయి గెజిటెడ్ ఉద్యోగాన్ని ఇవ్వాలని ,ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకోవాలని, యూనిఫామ్ డిపార్ట్మెంట్ వారికి ఆయుధాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పి విజయ్ కుమార్, టీఎన్జీవో అధ్యక్షులు అమరనేని రామారావు, అసోసియేట్ అధ్యక్షులు పి.సుధాకర్, అసోసియేట్ అధ్యక్షులు దసురు, కోశాధికారి కస్తాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షులు బీ సులోచన రాణి, మహిళా కార్యదర్శి కే కనకదుర్గ. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏఈ ఎస్ కరంచంద్, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు జే.అబ్రహం, సహాయ కార్యదర్శి యర్నం చిన్నప్పయ్య, డివిజన్ అసోసియేట్ అధ్యక్షులు వెంకటేష్, గెజిటెడ్ అధికారులు శివ ప్రసాద్, జుంకీలాల్, మంగతార, టి వెంకటేశ్వర్లు, రమేష్, మైనారిటీ టీచర్స్ అసోసియేషన్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

- పేదల ఆరోగ్యం కోసం అందుబాటులో ఎన్నో సౌకర్యాలు
- ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో ఆరోగ్యశాఖ మరింత బలోపేతం
- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- రామవరం మాతా శిశు సంక్షేమ ప్రభుత్వ ఆసుపత్రి నందు టిఫా స్కానింగ్ మిషన్‌ను ప్రారంభం
- వర్చువల్ విధానంలో ఎమ్మెల్యే వనమాతో మాట్లాడిన ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు





**శామ్, నవంబర్26(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని, పేదల ఆరోగ్యం కోసం అందుబాటులో ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో ఆరోగ్యశాఖ మరింత బలోపేతం అవుతోందని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం మాతా శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 40.00 లక్షల రూపాయల టిఫా స్కానింగ్ మిషన్‌ను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం వర్చువల్ విధానంలో ఎమ్మెల్యే వనమాతో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని, పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి అమోఘమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ కుమారస్వామి, ఆర్ఎంవో నాగేశ్వరరావు, డాక్టర్ సరళ, ఏడీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, రేడియాలజీ డాక్టర్ విజయలక్ష్మి , కౌన్సిలర్లు కంచర్ల జములయ్య, బుఖ్య శీను, టిఆర్ఎస్ నాయకులు గౌస్, మజీద్, కాజ, దొమ్మేటి నాగేశ్వరావు, సురేందర్, రాజేందర్, కొయ్యాడు శీను, సత్యనారాయణ (సంపు) మరియు స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





## వర్క్ షాప్‌లో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



**శామ్, నవంబర్26(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలో ఆర్.సి.ఓ. క్లబ్ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌లో భాగంగా ముఖ్య భూమిక రెస్పాన్సిబిలిటీ ఆఫ్ మానిటర్, ఇంప్లిమెంటర్ పై అవగాహన సదస్సు వన్డే వర్క్ షాప్‌లో టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, రీజియన్ స్థాయి నాయకులు పాల్గొన్నారు. కొత్తగూడెం ఏరియాలో ఆర్.సి.ఓ, క్లబ్ నందు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌లో భాగంగా రోల్, రెస్పాన్సిబిలిటీ ఆఫ్ మానిటర్, ఇంప్లిమెంటర్ పై అవగాహన కార్యక్రమం సేఫ్టీ, జి.యం గురువయ్య నేతృత్వంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అధ్యక్షతన వర్క్ షాప్ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో అధికారులు, టీబీజీకేయస్ నాయకులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు, మణుగూరు ఏరియా జి.ఎం. వెంకటేశ్వర్ రెడ్డి, ఇల్లందు ఏరియా జి.ఎం.శాలెం రాజు, కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జి.ఎం.కుమార్ స్వామి, ఏ.ఎస్.ఓ.కోటిరెడ్డి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ రంగనాథ్ పాల్గొని వారు మాట్లాడుతూ అధికారులకు, ఉద్యోగులకు ఎస్.ఓ.పి, సి.ఓ.పి, మీద అవగా హన కలిగి ఉండాలని, ప్రతిరోజు ఎస్.ఓ.పి, సి.ఓ.పి,ను చదివి దానిని పని ప్రదేశాలలో అనుసరిస్తూ ప్రమాదాలను అరికట్టడానికి ఉపయోగపడేలా చూసుకోవలసిన అవసరం ఉంది. అధికారి, ఉద్యోగి, అనే తారతమ్యం లేకుండా పని ప్రదేశాలలో సూచనలు సలహాలు తీసుకుంటూ సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాల్సిందిగా మనందరి బాధ్యత, కావునా ప్రతి ఒక్కరూ సేఫ్టీతో, బాధ్యతతో పనిచేయడం వల్ల కుటుంబానికి కూడా మేలు చేసిన వాళ్ళమే అవుతామని వారి సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టీబీజీకే ఎస రీజియన్ నాయకులు కూసాన వీరభద్రం, రవూఫ్, వీరభద్రయ్య, ఎస్ డి రాజు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నాగమోహన్, సుబ్బరాజు, ఏ జంపాయ, అశోక్, శ్రీనివాస్, బండి రాము, ఆర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**శామ్, నవంబర్26(కెరటం ప్రతినిధి)**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతరత్నం అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల సంఘ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేసిన వేడుకలలో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి మంద హనుమంతు, గౌరవాధ్యక్షులు కలవల రాందాస్, జిల్లా ప్రచార కార్యదర్శి కొప్పురి నవతన్, జిల్లా ఉపాధ్యక్షులు అపరబాలు అల్లి శంకర్, జిల్లా ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్, ఉపాధ్యక్షులు గుంటి రామచందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.